
ఎన్‌బీటీ నగర్‌లో విద్యార్థులకు యూనిఫామ్ అందజేస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి


గతి స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ కవితారెడ్డి


బడి-బాట కార్యక్రమంలో విద్యార్థులు


ఎర్రమంజిల్ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందజేస్తున్న కార్పొరేటర్ విజయా రెడ్డి


జవహర్‌నగర్‌లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందజేస్తున్న కార్పొరేటర్ దేదీప్య

మోగిన బడిగంట

వేసవి సెలవుల అనంతరం బుధవారం ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉంది. పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాసి వెళ్లిపోవడం, కొంతమంది వివిధ కారణాలతో టీసీలు తీసుకెళ్లడంతో విద్యార్థుల సంఖ్య తగ్గింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బడి-బాట కార్యక్రమంలో భాగంగా కొత్తగా పలువురు విద్యార్థులు చేరుతున్నారు. కొంతమంది విద్యార్థులు ఆనందంగా పాఠశాలలకు హాజరయ్యారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, బ్యాగులు, యూనిఫామ్ అందజేశారు.

బంజారాహిల్స్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ప్రభుత్వ, ప్రైవేట్ శాఖల్లో ఉన్నత స్థితిలో ఉన్నారని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. బంజారాహిల్స్ రోడ్డు నంబరు-7లోని గతి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం కార్పొరేటర్ మన్నె కవితారెడ్డితో కలిసి విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన కోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. పేద కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా మోడల్ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

జయశంకర్ కలలను నిజం చేయాలి: మేయర్

ఆచార్య జయశంకర్ సార్ కలలను నిజం చేసేందుకు ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-12 ఎన్‌బీటీనగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు, బ్యాగులను ఆమె విద్యార్థులకు అందజేశారు.

మొదటి రోజు తగ్గిన విద్యార్థులు

పంజాగుట్ట, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఎర్రమంజిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖైరతాబాద్ కార్పొరేటర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందజేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎస్.రుక్మిణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.వెంకట్ రెడ్డి, పీఈటీ గాలప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● వెంగళరావునగర్ డివిజన్ జవహర్‌నగర్‌లోని అమీర్‌పేట నంబర్-1 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 154 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారికి స్థానిక కార్పొరేటర్ దేదీప్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతా రాథోడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ శ్రావణ్ కుమార్, జీహెచ్‌ఎంసీ పీఓ వెంకట్ రత్నం పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. వెంగళరావునగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం 270మంది విద్యార్థులకు గాను 50మంది హాజరయ్యారు. వారికి పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్ అందజేశామని ప్రధానోపాధ్యాయులు పొమ్యా నాయక్ తెలిపారు.


ఉత్సాహంలో రాజ్‌భవన్ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు


అంగన్‌వాడీ కేంద్రంలో భోజనం చేస్తున్న రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

యూసుఫ్‌గూడ, జూన్ 12(ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలను కార్పొరేటర్ బి.రాజ్‌కుమార్ పటేల్ సందర్శించి విద్యార్థులకు యూనియఫామ్స్, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరమేశ్వరమ్మ, బీఆర్‌ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఐ.నర్సింగ్‌దాస్, నాయకులు గీతాగౌడ్, అమ్మాజీ, నాగరాజు, నాగశరత్, గోపాలస్వామి తదితరులు పాల్గొన్నారు.


నాట్కో ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉర్దూ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రమీలారాణి


యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందిస్తున్న కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్

పలు పాఠశాలల పరిశీలన

రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. అనంతరం కార్మికనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందజేశారు.


ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర గోపాలమిత్ర జేఏసీ కన్వీనర్ రవీందర్ ముదిరాజ్, తదితరులు

గోపాలమిత్రలను రెగ్యులరైజ్ చేయాలి

● పెండింగ్‌లో ఉన్న 21 నెలల పీఆర్సీ బకాయిల విడుదలపై హర్షం

పంజాగుట్ట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖలో పశుగణాభివృద్ధి సంస్థ ద్వారా పనిచేస్తున్న గోపాలమిత్రలను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర జేఏసీ కన్వీనర్, యూనియన్ అధ్యక్షుడు మారబోయిన రవీందర్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం జేఏసీ ఆధ్వర్యంలో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను, మాజీ ఎంపీ వి.హనుమంతరావును కలిసి వినతిపత్రం అందజేశారు. గడిచిన 23 సంవత్సరాలుగా పశుసంవర్ధక శాఖలో 1,530 మంది గోపాలమిత్రలు పనిచేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతుల ఇంటి వద్దనే పశువైద్య, తదితర సేవలను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం తమను చిన్నచూపు చూడకుండా ఆదుకోవాలన్నారు. ప్రతి నెలా వేతనాలు సక్రమంగా చెల్లించాలని కోరారు. తమ సేవలను గుర్తించి పశుసంవర్ధక శాఖలో శాశ్వత ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. 2021 జూన్ నుంచి 2023 ఫిబ్రవరి వరకు పెండింగులో ఉన్న 21 నెలల పీఆర్సీ డబ్బులను గోపాలమిత్రల ఖాతాలో జమ చేయడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. దీనికి కృతజ్ఞతగా గాంధీ భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశామని తెలిపారు. ఆయన వెంట జేఏసీ కో కన్వీనర్ భాస్కర్ నాయక్, సలహాదారు మిరియాల చిన్నోజి, గోపాలమిత్రలు ఉన్నారు.


విద్యార్థులతో పాటు బేగంపేట ఏసీపీ శంకర్ రాజు తదితరులు

పిల్లలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలి

హైదరాబాద్ సిటీ, జూన్ 12(ఆంధ్రజ్యోతి): పిల్లలకు చిన్నతనం నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడమే కాకుండా రోడ్డు భద్రత, నియమాలను పాఠ్యాంశాలుగా బోధించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్ రాజు అన్నారు. విద్యార్థులకు రోడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా టీటీఐలో బోయినపల్లి పల్లవి మోడల్ స్కూల్, మడ్‌ఫోర్ట్ గవర్నమెంట్ ప్రైమరీ హై స్కూల్, విద్యార్థులకు రోడ్డు భద్రత, నియమాల అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థులు రహదారులపై క్రమశిక్షణగా వ్యవహరించాలన్నారు. జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటడం, నడిచే సమయంలో ఫుట్‌పాత్‌ను వినియోగించడం, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. వాహనం నడిపే వారితోపాటు వెనక కూర్చున వారు కూడా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో పల్లవి మోడల్ స్కూల్, మడ్‌ఫోర్ట్ స్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

మహిళను బెదిరించి రూ.6.45లక్షలు లూటీ

హైదరాబాద్ సిటీ, జూన్ 12(ఆంధ్రజ్యోతి): సీబీఐ దర్యాప్తు చేస్తున్న మనీ లాండరింగ్ కేసులో మీ బ్యాంకు ఖాతా నుంచి లావాదేవీలు జరిగాయని బెదిరించిన సైబర్ నేరగాళ్లు ఆమె ఖాతా నుంచి రూ. 6.45లక్షలు లూటీ చేశారు. షాక్ నుంచి తేరుకున్న మహిళ మోసపోయినట్లు గుర్తించి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన ఓ గృహిణికి ఇటీవల గుర్తుతెలియని నంబర్ నుంచి ఫోన్ వచ్చింది. అవతలి వ్యక్తి తాను టెలికామ్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా(ట్రాయ్) నుంచి మాట్లాడుతున్నానని పరిచయం చేసుకున్నాడు. ముంబైలోని కనకియా పోలీస్‌స్టేషన్‌లో మీపై కేసు నమోదైంది. మీ ఫోన్ నంబర్ నుంచి అసభ్య మెసేజ్‌లు, నేరపూరితమైన నకిలీ ప్రకటనలు సర్క్యులేట్ అయినట్లు, మీ బ్యాంకు ఖాతా నుంచి అక్రమ ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు తేలిందని చెప్పాడు. మీపై నమోదైన క్రిమినల్ కేసుకు సంబంధించి పూర్తి ఆధారాలు చూపిస్తామని నమ్మించిన నేరగాళ్లు.. బాధితురాలితో స్కైప్ కాల్‌లో మాట్లాడారు. ఆమె ఆధార్ కార్డు, కెనరా బ్యాంకు ఖాతాలో లింకు చేసిన ఆధార్ కార్డు అక్కటే అని చూపించారు. ఈ కేసును సీబీఐ అధికారులు విచారిస్తున్నారని, సుప్రీం కోర్టు నుంచి మీపై అరెస్టు వారెంట్ జారీ అయిందని చూపించారు. జెట్ ఏయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్ చేసిన రూ. 200కోట్ల కుంభకోణంలో మీ పాత్ర ఉన్నట్లు, ఆ మనీ లాండరింగ్‌లో మీ కెనరా బ్యాంకు ఖాతా నుంచి అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఆధారాలు లభించాయని నకిలీ పత్రాలు చూపించి భయపెట్టారు. ఏ క్షణమైనా మిమ్మల్ని అరెస్టు చేస్తారని బెదిరించారు. ఈకేసులోంచి బయటపడాలంటే మీ ఖాతాలో ఉన్న నగదు మొత్తాన్ని ఆర్‌బీఐ ఆధీనంలో ఉన్న ఖాతాకు బదిలీ చేయండి, మీ అకౌంట్ లావాదేవీలు అన్నీ సక్రమంగానే ఉన్నాయని తేల్చిన తర్వాత మీ డబ్బులు యథావిధిగా మీ ఖాతాలో జమ చేస్తారని నమ్మించారు. దాంతో బాధిత మహిళ తన ఖాతాలోని డబ్బులు వారు చెప్పిన అకౌంట్‌కు బదిలీ చేసింది. ఆ వెంటనే నిందితులు కాల్ కట్ చేశారు. తర్వాత షాక్ నుంచి కోలుకున్న మహిళ జరిగిన విషయం కుటుంబ సభ్యులకు చెప్పింది. ఇదంతో ఏదో మోసంలా ఉందని గుర్తించి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పంచాయతీ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

● ప్రభుత్వానికి పలు సంఘాల నాయకుల విజ్ఞప్తి



సీఎం రేవంత్‌కు రాసిన లేఖను ప్రదర్శిస్తున్న ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, వీవీ రావు, బండారు రామ్మోహన్ రావు, యాదయ్య గౌడ్, తదితరులు

పంజాగుట్ట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల పదవీకాలం పూర్తి కావడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతోందని, వెంటనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, వివిధ సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ అనే అంశంపై స్థానిక ప్రభుత్వాల సాధికార వేదిక ఆధ్వర్యంలో వేదిక రాష్ట్ర సమన్వయకర్త బండారు రామ్మోహనరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్, వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. సర్పంచులు, వార్డు సభ్యుల పదవీకాలం పూర్తయ్యి 4 నెలలు గడిచినా ఇంకా ఎన్నికలు నిర్వహించకపోవడం శోచనీయమని అన్నారు. రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేసి పాలక మండలిని నియమించాలని, ఆర్థిక సంఘం సిఫారసు మేరకు పంచాయతీలతో పాటు మండల, జిల్లా పరిషత్తులకు నిధులు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే 73, 74వ రాజ్యాంగ సవరణలను పూర్తి స్థాయిలో అమలు చేసి, అధికారాలను బదిలీ చేయాలని కోరారు. సర్పంచులు, కాంట్రాక్టర్లలు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని, తాము అధికారంలోకి వస్తే బకాయిలు చెల్లిస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, దానిని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. ఈమేరకు ఏకగ్రీవ తీర్మానం చేస్తూ సీఎంకు రాసిన లేఖను ప్రదర్శించారు. ఈ సమావేశంలో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, వి.వి రావు, బండారు రామ్మోహన్ రావు, యాదయ్య గౌడ్ తదితరులు పాలొన్నారు.

ప్రవేశ, పోటీ పరీక్షల్లో అవకతవకలను అరికట్టాలి



మాట్లాడుతున్న శ్రావణ్ బిరాజ్

పంజాగుట్ట, జూన్ 12(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా వివిధ ప్రవేశ, పోటీ పరీక్షల్లో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని ఏబీవీపీ జాతీయ కార్యదర్శి శ్రావణ్ బిరాజ్ డిమాండ్ చేశారు. ఈ నెల 7 నుంచి 9వ తేది వరకు గుజరాత్‌లోని సూరత్‌లో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశాల్లో వివిధ అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేసినట్టు ఆయన తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమావేశంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీతో కలిసి ఆయన మాట్లాడారు. సూరత్‌లో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశాలకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి విద్యార్థి నాయకులు, విద్యావేత్తలు హాజరయ్యారని తెలిపారు. విద్యారంగానికి సంబంధించిన వివిధ సమకాలీన సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. న్యాక్, జాతీయ విద్యా విధానం 2020 అమలు వంటి సంస్థల అలసత్వంతో పాటు వివిధ ప్రవేశ, పోటీ పరీక్షల్లో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని, విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలను సరైన ఆర్థిక సాయంతో అభివృద్ధి చేయాలని, పలు అంశాలపై తీర్మానాలు చేసినట్టు ఆయన తెలిపారు. వికాసిత్ భారత్‌ను రూపొందించడంలో యువత పాత్ర, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం నుంచి పౌరుల అంచనాలు, నీట్ యూజీ ఫలితాల్లో తలెత్తిన వ్యత్యాసాలను నిరసిస్తూ గత కొన్ని రోజులుగా ఏబీవీపీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నామన్నారు. 67 మంది విద్యార్థులు 1వ ర్యాంకు సాధించారని, వారిలో ఎక్కువ మంది ఒకే పరీక్షా కేంద్రం నుంచి వచ్చిన వారేనని వినిపిస్తోందని, ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నీట్ యూజీ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త నిరసనకు పిలుపునిచ్చామన్నారు. సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ సిటీ సెక్రెటరీ శ్రీకాంత్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు పృథ్వీ, కళ్యాణి పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రమాణస్వీకారంతో టీడీపీ నేతల సంబరాలు


మధురానగర్ చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు


ఎస్‌ఆర్‌నగర్‌లో సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ శ్రేణులు

పంజాగుట్ట, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో టీడీపీ నాయకులు కేక్ కట్‌చేసి, టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ చౌరస్తాలో డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మల్లికార్జున నాయుడు, సికింద్రాబాద్ పార్లమెంట్ తెలుగు మహిళ అధ్యక్షురాలు విజయశ్రీ కేక్‌కట్ చేశారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

● **అమీర్‌పేట:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయడాన్ని పురస్కరించుకుని బుధవారం అమీర్‌పేట డివిజన్‌లో టీడీపీ శ్రేణులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన, యువ నాయకురాలు కరణం అంబికా కృష్ణ చౌదరి ఇంటికి నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ముందుగా పార్టీ జెండాను ఎగురవేశారు. పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర కో ఆపరేటివ్ సొసైటీ కమిటీ ఎన్నిక


నూతనంగా ఏర్పడిన కమిటీ

బంజారాహిల్స్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): నగరంలోనే అతి పెద్ద సొసైటీ అయిన బంజారాహిల్స్ రోడ్డు నంబరు-12 ఎమ్మెల్యే కాలనీకి సంబంధించిన శ్రీవేంకటేశ్వర కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ నూతన కమిటీ ఎన్నికలు బుధవారం జరిగాయి. రెస్పాన్సిబుల్ కమ్యూనిటీ ప్యానెల్, ఎమ్మెల్యే కాలనీ వెల్ఫేర్ ప్యానెల్ పోటీ పడగా ఎమ్మెల్యే కాలనీ వెల్ఫేర్ ప్యానెల్ విజయం సాధించింది. నూతన అధ్యక్షుడిగా టి.నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఉదయ్ కుమార్ రెడ్డి, కోశాధికారి సి.సరళ రాజ్యలక్ష్మి, కమిటీ సభ్యులుగా డాక్టర్ కె.లింగయ్య, కె.ప్రతిమ, వి.రిదిమ, ఎర్రం రెడ్డి రమేష్ రెడ్డి, టి.విజయ్ కుమార్, మహ్మద్ ఆజం ఖాన్ నియమితులయ్యారు.. ఎన్నికల అధికారిగా డిప్యూటీ రిజిస్ట్రార్ జె.జనని వ్యవహరించారు. ఈ కమిటీకి ఐదు సంవత్సరాలపాటు కొనసాగుతుంది.

కొట్టిన చెట్టుకొమ్మల తొలగింపు


చెట్టుకొమ్మలను తొలగిస్తున్న సిబ్బంది

వెంగళరావునగర్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ కాలనీలోని పలు బ్లాకుల్లో విద్యుత్ తీగలకు చెట్టుకొమ్మలు అడ్డు ఉన్నాయని ఐదు రోజుల క్రితం విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది సహకారంతో చెట్టుకొమ్మలను కట్ చేశారు. వాటిని అక్కడి నుంచి తొలగించలేదు. చెట్టుకొమ్మలు కొట్టేశారు... తొలగించేది ఎప్పుడో? అనే కథనం బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైంది. దీనికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, మధురానగర్ సంక్షేమ సమితి సిబ్బంది సహకారంతో విద్యుత్ సిబ్బంది బుధవారం వివిధ బ్లాకుల్లో పేరుకుపోయిన చెట్టు కొమ్మలను తొలగించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సైబర్ నేరగాళ్లు కొల్లగొట్టిన డబ్బు రికవరీ

● వృద్ధుడికి రూ. 50.22 లక్షల చెక్కు అందజేత


బాధితుడికి రూ. 50.22లక్షల చెక్కును అందజేస్తున్న డీసీపీ కవిత ధార

హైదరాబాద్ సిటీ, జూన్ 12(ఆంధ్రజ్యోతి): క్రైమ్ బ్రాంచి పోలీసులం అంటూ ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్లు.. నగరానికి చెందిన 74ఏళ్ల వృద్ధుడిని భయభ్రాంతులకు గురిచేసి, మాదక ద్రవ్యాల కేసులో అరెస్టు చేస్తున్నామంటూ బెదిరించి రూ. 50లక్షలకు పైగా కొల్లగొట్టారు. తర్వాత కంగుతిన్న బాధితుడు 1930కు ఫోన్ చేసి, సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన పోలీసులు సాంకేతిక ఆధారాలను సేకరించి సైబర్ నేరగాళ్లు కొట్టేసిన డబ్బును ఆయా బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్ చేశారు. ఎక్కడెక్కడ ఎంత డబ్బు ఫ్రీజ్ చేశారో డేటాను సైబర్ క్రైమ్ పోలీసులకు అందించారు. బ్యాంకుల సహకారంతో డబ్బులను రికవరీ చేసిన పోలీసులు.. బాధితుడు పోగొట్టుకున్న రూ. 50.22 లక్షలను చెక్కు రూపంలో డీసీపీ కవిత ధార అందజేశారు.

మిస్ ఇండియా లిఖితరాజ్‌కు సన్మానం


డాక్టర్ లిఖితరాజ్‌ను సన్మానిస్తున్న జేఎంజీ గ్రూప్ నిర్వాహకులు

బంజారాహిల్స్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): బెంగళూరులో జరిగిన వీనస్ స్టార్‌లైట్ మూడో సీజన్‌లో మిస్ ఇండియా-2024 టైటిల్‌ను గెలుచుకోవడం, విజేతగా నిలవడం చాలా గర్వంగా ఉందని జేఎంజీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండీ మాదిరెడ్డి జగన్నాథం అన్నారు. బుధవారం అమీర్‌పేట చౌరస్తాలోని సంస్థ కార్యాలయంలో డాక్టర్ లిఖితరాజ్ దండును ఘనంగా సన్మానించారు. వీనస్ స్టార్ లైట్ సీజన్-3లో 29 రాష్ట్రాలకు చెందిన పోటీదారులు అన్ని విభాగాల్లో పోటీపడగా మిస్ ఇండియా కిరీటాన్ని గెలుచుకోవడం ఆదర్శనీయమని పలువురు ప్రముఖులు తెలిపారు. కార్యక్రమంలో రాచకొండ పార్చ్యూన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ డైరెక్టర్లు పవన్‌కుమార్, నాయని గంగాధరరెడ్డి, సుధాకర్‌యాదవ్, బాగిరెడ్డి, విశ్వ ఐకానిక్ రియల్టీ ప్రాపర్టీస్ డైరెక్టర్ శ్రీనివాస్‌గౌడ్, ఇన్ఫినిటీ ఎస్తాటిక్స్ డైరెక్టర్ డాక్టర్ దివ్య, అర్చా ఆర్గనైజర్లు శివకుమార్, వెంకటేష్ గుప్తా, ఢమరుకం మూవీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రైల్వే డిగ్రీ కళాశాలలో నూతన కోర్సులు

చిలకలగూడ, జూన్ 12(ఆంధ్రజ్యోతి): 2024-25 విద్యా సంవత్సరానికి తార్నాక రైల్వే డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దోస్త్ ఆన్‌లైన్ కోటాలో దరఖాస్తు చేసుకోవచ్చునని దక్షిణ మధ్య రైల్వే ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యాసంవత్సరం నుంచి బీబీఏ, బీకాం(ఫైనాన్స్) నూతన కోర్సులను ప్రవేశ పెడుతున్నట్లు, ప్రవేశానికి అన్ని కోర్సులకూ ఆన్‌లైన్ దోస్త్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 1977వ సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా ప్రారంభమైన ఈ కళాశాలలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ ల్యాబ్‌లతో పాటు విశాలమైన ఆట స్థలం అందుబాటులో ఉన్నాయన్నారు. నూతనంగా బాస్కెట్‌బాల్ కోర్టు అందబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

22న హెచ్‌సీఏ టాలెంట్ హంట్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఫాస్ట్ బౌలర్ల కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ప్రత్యేకంగా టాలెంట్ హంట్ నిర్వహిస్తోందని కార్యదర్శి దేవ్‌రాజ్ తెలిపారు. ఈనెల 22వ తేదీన ఉప్పల్ స్టేడియంలో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ టాలెంట్ హంట్‌ను నిర్వహించనున్నామని చెప్పారు. ఆసక్తి గల క్రికెటర్లు వచ్చే శుక్రవారం ఉదయం 10 నుంచి తమ పేర్లను హెచ్‌సీఏ అధికారిక వెబ్‌సైట్‌లో www.hycricket.in నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అయితే, ఈ ప్లేయర్లు గతంలో హైదరాబాద్ జట్టుకు కానీ, బీసీసీఐకి ఆడిన వారై ఉండకూడదని, ఈ టాలెంట్ హంట్ పూర్తిగా కొత్త వాళ్లకు కోసం చేపడతున్నామని దేవ్‌రాజ్ చెప్పారు.

బదిలీలకు ముందే పదోన్నతులు కల్పించాలి

● ట్రాన్స్‌కో సీఎండీకి 327 యూనియన్ వినతి

హైదరాబాద్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): సాధారణ బదిలీలకు ముందే విద్యుత్ సంస్థల్లో పదోన్నతులు కల్పించాలని తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్-327 ప్రభుత్వాన్ని కోరింది. ఈమేరకు ట్రాన్స్‌కో/జెన్‌కో సీఎండీ ఎస్ఏఎం రిజ్వీకి యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈ.శ్రీధర్, దక్షిణ డిస్కమ్ యూనియన్ కార్యదర్శి కె.భూపాల్‌రెడ్డి తదితరులు కలిసి వినతిపత్రాన్ని అందించారు. మూడేళ్లుగా ఉద్యోగులకు పదోన్నతులు లేవని, సాధారణ బదిలీలకు ముందే ఈ ప్రక్రియను పూర్తిచేయాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమం తప్పా మరో మార్గంలేదన్నారు. ఇక 1-7-2023 నుంచి రావాల్సిన డీఏ బకాయిలను విడుదల చేయాలని, 1-1-2024 నుంచి ఇవ్వాల్సి న డీఏను విడుదల చేయాలని నివేదించారు.

ఎయిర్ గన్, పిస్టల్ చాంపియన్ షిప్‌లో సత్తా చాటిన అక్కాచెల్లెళ్లు


బంగారు పతకాలు సాధించిన అక్కాచెల్లెళ్లు భూక్యా సోనాలిసా, మోనాలిసా

పంజాగుట్ట, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఎయిర్ గన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 7,8 తేదీల్లో గోవాలో జరిగిన పదవ ఎయిర్‌గన్, పిస్టల్ చాంపియన్‌షిప్-2024 పోటీలో నగరానికి చెందిన అక్కాచెల్లెళ్లు భూక్యా సోనాలిసా, భూక్యా మోనాలిసాలు సత్తా చాటారు. తమ తమ విభాగాల్లో బంగారు పతకాలు సాధించారు. నగరానికి చెందిన భూక్యా భిక్షపతి నాయక్, తిరుమల దంపతుల కూతుర్లు భూక్యా సోనాలిసా పదవ తరగతి, భూక్యా మోనాలిసా ఏడవ తరగతి చదువుతున్నారు. ఇద్దరికీ చిన్నప్పటి నుంచి షూటింగ్ అంటే ఇష్టం. దీంతో వారికి కుటుంబ సభ్యులు శిక్షణ ఇప్పించారు. ఇప్పటి వరకు పలు పోటీల్లో రాణించారు. గోవాలో జరిగిన పదవ ఎయిర్ గన్, పిస్టల్ చాంపియన్-2024 పోటీల్లో 18 రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనగా, తెలంగాణ నుంచి 25 మంది పాల్గొన్నారు. వీరిలో భూక్యా సోనాలిసా అండర్-14 రైఫిల్ విభాగంలో, మోనాలిసా అండర్-12 పిస్టల్ విభాగంలో బంగారు పతకాలు సాధించి, అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు లవకుమార్ జాదవ్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నారు. అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ భువనేశ్వర్, కోచ్‌లు తమకు అన్ని విధాలా సహకారం అందిస్తున్నారని తెలిపారు.

ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి

● అన్నావఝ్జల సూర్యప్రకాష్

తార్నాక, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ బీజేపీ ధార్మిక పరిషత్ కన్వీనర్ అన్నావఝ్జల సూర్యప్రకాష్ అన్నారు. ఈమేరకు బుధవారం తార్నాకలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ముగిసి నెలరోజులు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలేదని తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పాలనపై దృష్టి కేంద్రీకరించి ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించడంతోపాటు, కొత్త దరఖాస్తులను స్వీకరించాలని కోరారు.

రైల్వే డిగ్రీ కళాశాలలో నూతన కోర్సులు

చిలకలగూడ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): 2024-25 విద్యా సంవత్సరానికి తార్నాక రైల్వే డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దోస్త్ ఆన్‌లైన్ కోటాలో దరఖాస్తు చేసుకోవచ్చునని దక్షిణ మధ్య రైల్వే ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యాసంవత్సరం నుంచి బీబీఏ, బీకాం(ఫైనాన్స్) నూతన కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు, ప్రవేశానికి అన్ని కోర్సులకూ ఆన్‌లైన్ దోస్త్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 1977వ సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా ప్రారంభమైన ఈ కళాశాలలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ ల్యాబ్‌లతో పాటు విశాలమైన ఆట స్థలం అందుబాటులో వున్నాయన్నారు. నూతనంగా బాస్కెట్‌బాల్ కోర్టు అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మరమ్మతుల కారణంగా 13న విద్యుత్ నిలిపివేత

మారేడుపల్లి, 12 (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లి 11 కేవీ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఈనెల 13వ తేదీ (నేడు) మారేడుపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని రైల్వే కాలనీ, హనుమాన్ టెంపుల్, బృందావన్ హాస్పిటల్, ఎంసీహెచ్‌లేన్, నెహ్రూనగర్‌లోని డబుల్ బెడ్‌రూమ్ ప్రాంతం, కస్తూర్బా గాంధీ డిగ్రీ కళాశాల, గీతారెడ్డి లేన్‌లలో ఉదయం 10.30 నుంచి 11.30 వరకు విద్యుత్ నిలిపివేత జరుగుతుంది. 12 గంటల నుంచి 1.30వరకు ఈస్టు మారేడుపల్లి, అంబేద్కనగర్ బస్తీ, టీచర్స్‌కాలనీ, లక్ష్మీనగర్, అడ్డగుట్ట ప్రాంతాలల్లోనూ అదేవిధంగా 3 గంటల నుంచి 4.30 నిమిషాల వరకు కంటోన్మెంట్‌లోని శివరామకృష్ణ కాలనీ, ఎల్‌శంకర్ నగర్, సయ్యద్ జలాలుద్దీన్ గార్డెన్, ఎస్‌బీఐ ట్రైనింగ్ సెంటర్, కేఎం టెంట్‌హౌస్,అల్లాడి పెంటయ్యనగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏడీఈ విజయకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఆకట్టుకున్న నాటికల ప్రదర్శన

చిలకలగూడ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్ నిలయం ఆడిటోరియంలో దక్షిణ మధ్య రైల్వే లలిత కళాసమితి ఆధ్వర్యంలో గురువారం సాంఘిక నాటికల ప్రదర్శన ఆకట్టుకుంది. సమితి అధ్యక్షురాలు కె.పద్మజ జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం మాట్లాడుతూ రైల్వే ఉద్యోగులు, కార్మికుల పని వత్తిడిని అధిగమించి మానసిక ఉల్లాసానికి చర్యలు చేపడుతున్నట్లు, సమితి చేపడుతున్న పలు కార్యక్రమాలు వివరించారు. తొలుత గోవాడ క్రియేషన్స్ హైదరాబాద్ వారిచే సందేశాత్మక నాటిక మూల్యం ఆకట్టుకుంది. నేటి సమాజంలో మహిళలపై వివక్షతను ఎత్తిచూపుతు సందేశాత్మకంగా సాగింది. సింహప్రసాద్ రచన, గోవాడ వెంకట్ దర్శకత్వం నిర్వహించారు. రెండవ నాటిక మల్లాది క్రియేషన్స్, హైదరాబాద్ వారిచే చీకట్లో చంద్రుడు జబర్దస్త్ ఫేమ్ నటీనటులు చక్కని నటనతో కడుపుబ్బ నవ్వించారు. మల్లాది రవికిరణ్ రచన, టి.మురళీధర్ దర్శకత్వం నిర్వహించారు. సంసారం కూడా ఒక సంస్కారవంతంగా వుండాలని నాలుగు గోడల మధ్య జరిగేదే సంసారమనే సందేశంతో సాగిన నాటిక హాస్యభరితంగా సాగింది. మాజీ ప్రధానకార్యదర్శి మంత్రి మంత్రి భుజంగరావు నటీనటులని శాలువతో సత్కరించారు. సంయుక్త కార్యదర్శి చాన్ బాషా, వందనసమర్పణ చేశారు.



శంకర్‌యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్ తదితరులు

తలసాని శంకర్‌యాదవ్‌కు మంత్రి పొన్నం నివాళి

మారేడుపల్లి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): తలసాని శంకర్‌యాదవ్ కార్మికులకు ఎల్లవేళలా అండగా వారి సమస్యలను పరిష్కారిస్తూ కార్మికుల పక్షపాతిగా నిలిచారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సోదరుడు, మోండా మార్కెట్ అధ్యక్షుడు తలసాని శంకర్‌యాదవ్ సోమవారం మరణించగా, మంగళవారం అంత్యక్రియలు జరిగాయి. బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ మధుసూదన్‌చారి, మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్‌లు వెస్ట్‌మారేడుపల్లిలోని రాధికా కాలనీలో నివాసానికి చేరుకుని శంకర్‌యాదవ్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఇతర కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ నగర నాయకులు నవీన్‌యాదవ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర యువనాయకుడు తలసాని సాయికిరణ్‌యాదవ్ తదితరులున్నారు.

22న హెచ్‌సీఏ టాలెంట్ హంట్



దేవ్‌రాజ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఫాస్ట్ బౌలర్ల కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ప్రత్యేకంగా టాలెంట్ హంట్ నిర్వహిస్తోందని కార్యదర్శి దేవ్‌రాజ్ తెలిపారు. ఈనెల 22వ తేదీన ఉప్పల్ స్టేడియంలో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ టాలెంట్ హంట్‌ను నిర్వహించనున్నామని చెప్పారు. ఆసక్తి గల క్రికెటర్లు వచ్చే శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి తమ పేర్లను హెచ్‌సీఏ అధికారిక వెబ్‌సైట్‌లో (www.hycricket.in) నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అయితే, ఈ ప్లేయర్లు గతంలో హైదరాబాద్ జట్టుకు కానీ, బీసీసీఐకి ఆడినవారై ఉండకూడదని, ఈ టాలెంట్ హంట్ పూర్తిగా కొత్త వాళ్లకు కోసం చేపడతున్నామని దేవ్‌రాజ్ చెప్పారు.



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న జంపన ప్రతాప్



తిరుమలగిరి ప్రభుత్వ పాఠశాలకు వస్తున్న విద్యార్థులు



పుస్తకాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ చీర సుచిత్ర



ఉస్మానియాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

మోగిన బడిగంటలు

వేసవి సెలవులు ముగించుకుని, పాఠశాలలు తిరిగి తెరుచుకున్నాయి. ఎండా కాలం సెలవుల అనంతరం మళ్లీ బడి గంటలు మోగాయి. విద్యార్థులు, అధ్యాపకులతో పాఠశాలలు కళకళలాడాయి. చిన్నారులను బడికి పంపించడానికి వచ్చే పెద్దలతో పాఠశాలల పరిసరాల్లో సందడి నెలకొన్నది. ఉదయం 8.30గంటలలోపే పాఠశాలలు తెరుచుకోనున్నందున విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక సిబ్బందికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు ఉదయం నుంచే విధుల్లో దర్శనమిచ్చారు. ప్రధాన కూడళ్లు, రహదారుల్లో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించే పనిలోపడ్డారు.

సికింద్రాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో బుధవారం లష్కర్‌లో కోలాహలం నెలకొన్నది. సికింద్రాబాద్‌లోని మారేడుపల్లి, రెజిమెంటల్‌బజార్, రాంగోపాల్‌పేట్, కళాసిగూడ, పద్మారావునగర్, బన్సీలాల్‌పేట్, చిలకలగూడ, బౌద్ధనగర్, సీతాఫల్‌మండి, మెట్టుగూడ, అడ్డగుట్ట, తుకారంగేట్, కంటోన్మెంట్‌లోని బాలంరాయి, అన్నానగర్, రసూల్‌పురా, తాడ్‌బందు, బోయినపల్లి, సిక్‌విలేజ్, కార్ఖాన, లాల్‌బజార్, తిరుమలగిరి, బొల్లారం తదితర ప్రాంతాల్లోని పాఠశాలలు, వాటి పరిసరాల్లో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలను అందంగా ముస్తాబు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. బుద్ధిగా చదువుకుని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిల్లలను ఆశీర్వదించారు.

"మన బడి"కి సాయంగా ఉంటా

● ఎమ్మెల్యే పద్మారావు

అడ్డగుట్ట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మన బడికి తాను సాయంగా ఉంటానని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు అన్నారు. ఈ ఏడాది ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా అడ్డగుట్ట డివిజన్ ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ బస్తీలోని ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, స్కూలు డ్రెస్సుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ బస్తీలో ఉన్న ప్రభుత్వ బడిని కొత్త హంగులతో తీర్చిదిద్దారని పాఠశాలకు విద్యార్థులు రెగ్యులర్‌గా వచ్చే విధంగా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రామేశ్వర్‌గౌడ్, మారేడుపల్లి డిప్యూటీ ఐఓఎస్ వెంకటేష్ నాయక్, మదన్ మోహన్, అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి, సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ, బీఆర్‌ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్కామధు, జీహెచ్‌ఎంసీ రిసోర్స్ పర్సన్, ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొనగా, వీరికి ఘనంగా శాలువా కప్పి సన్మానించారు.



డిప్యూటీ ఐఓఎస్ మథన్‌మోహన్ చేతుల మీదుగా బడి పిల్లలకు స్కూలు డ్రెస్సు ఇప్పిస్తున్న ఎమ్మెల్యే పద్మారావు

స్కూలు అటెండర్‌కు ఆర్థిక సాయం

ఆజాద్‌చంద్రశేఖర్‌నగర్ బస్తీలో గత 15 ఏళ్లుగా అటెండర్‌గా పనిచేస్తున్న నారాయణ అనే వ్యక్తి ప్రతి నెల ప్రభుత్వం నుంచి వచ్చే రెండు వేల జీతం సరిపోవడంలేదని ఎమ్మెల్యే పద్మారావు దృష్టికి తీసుకెళ్లాడు. వెంటనే మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం అందించారు.



ఎల్.ఎన్.నారాయణనగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కందిశైలజ



పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ హేమలత



బాపూజీనగర్ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఆశీర్వాదం



మారేడుపల్లి ప్రాథమిక పాఠశాలలో తరగతులకు హాజరైన విద్యార్థులు

జీహెచ్‌ఎంసీలో విలీనమే..

కంటోన్మెంట్‌కు సర్వరోగ నివారిణి : శ్రీగణేశ్



ఎమ్మెల్యే శ్రీగణేశ్

సికింద్రాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు, పరిపాలనా సౌలభ్యానికి గ్రేటర్‌లో కంటోన్మెంట్ విలీనమే సర్వరోగ నివారిణిగా దోహదపడగలదని ఎమ్మెల్యే శ్రీగణేశ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంపూర్ణ సహకారంతో విలీనం చేసి తీరుతానని, తనను గెలిపించిన కంటోన్మెంట్ ప్రజలకు కానుకగా ఇస్తానని స్పష్టం చేశారు. బుధవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. భవిష్యత్‌లో కంటోన్మెంట్‌కు అంతా మంచి జరగనుందన్నారు. కేంద్ర రక్షణ శాఖ పరిధిలో ఉండడం వల్ల పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. జీహెచ్‌ఎంసీలో విలీనం చేయడం ద్వారా చుట్టూ ఉన్న నియోజకవర్గాల మాదిరిగా కంటోన్మెంట్‌లోనూ పరిపాలనా సౌలభ్యం ఏర్పడుతుందని, జీహెచ్‌ఎంసీలోని అన్ని కాలనీలు, బస్తీల్లో మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతాయని, నిధుల కేటాయింపులోనూ భాగం లభిస్తుందని పేర్కొన్నారు. వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు, వర్షాకాలంలో వరదనీటి సమస్యలకు చెక్ పెట్టవచ్చని, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, నాలాల పటిష్టత సాధ్యమవుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం.. జీహెచ్‌ఎంసీ సర్కిల్ ఆఫీసుగా మారుతుందని, భవన నిర్మాణ అనుమతి సులభతరమవుతుందని, జీహెచ్‌ఎంసీలో మాదిరిగా ఎఫ్‌ఎస్‌ఐ శాతం పెరిగి, అదనపు అంతస్తులు నిర్మించుకునే సదుపాయం కలుగుతుందని అన్నారు. జీహెచ్‌ఎంసీలోని ఇతర ప్రాంతాలతో సమానంగా రోజు విడిచి రోజు మంచినీటి సరఫరా సాధ్యమవుతుందని తెలిపారు. పాఠశాలల నిర్మాణం, నిర్వహణ, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, నిర్వహణ, పార్కులు, జిమ్‌లు, గ్రంథాలయాలు, క్రీడా మైదానాల నిర్మాణం, నిర్వహణ మెరుగయ్యే వెసులుబాటు కలుగుతుందని పేర్కొన్నారు.

మహిళను బెదిరించి రూ.6.45లక్షలు లూటీ

హైదరాబాద్ సిటీ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సీబీఐ దర్యాప్తు చేస్తున్న మనీలాండరింగ్ కేసులో మీ బ్యాంకు ఖాతా నుంచి లావాదేవీలు జరిగాయని బెదిరించిన సైబర్ నేరగాళ్లు ఆమె ఖాతా నుంచి రూ.6.45 లక్షలు లూటీ చేశారు. షాక్ నుంచి తేరుకున్న మహిళ మోసపోయినట్లు గుర్తించి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన ఓ గృహిణికి ఇటీవల గుర్తుతెలియని నంబర్ నుంచి ఫోన్ వచ్చింది. అవతలి వ్యక్తి తాను టెలీకామ్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా(ట్రాయ్) నుంచి మాట్లాడుతున్నానని పరిచయం చేసుకున్నాడు. ముంబైలోని కనకియా పోలీస్ స్టేషన్‌లో మీపై కేసు నమోదైంది. మీ ఫోన్ నంబర్ నుంచి అసభ్య మెసేజ్‌లు, నేరపూరితమైన నకిలీ ప్రకటనలు సర్క్యులేట్ అయినట్లు, మీ బ్యాంకు ఖాతా నుంచి అక్రమ ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు తేలిందని చెప్పాడు. మీపై నమోదైన క్రిమినల్ కేసుకు సంబంధించి పూర్తి ఆధారాలు చూపిస్తామని నమ్మించిన నేరగాళ్లు.. బాధితురాలితో స్కైప్ కాల్‌లో మాట్లాడారు. ఆమె ఆధార్ కార్డు, కెనరా బ్యాంకు ఖాతాలో లింకు చేసిన ఆధార్ కార్డు అక్కటే అని చూపించారు. ఈ కేసును సీబీఐ అధికారులు విచారిస్తున్నారని, సుప్రీం కోర్టు నుంచి మీపై అరెస్టు వారెంట్ జారీ అయిందని చూపించారు. జెట్ ఏయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్ చేసిన రూ.200 కోట్ల కుంభకోణంలో మీ పాత్ర ఉన్నట్లు, ఆ మనీ లాండరింగ్‌లో మీ కెనరా బ్యాంకు ఖాతా నుంచి అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఆధారాలు లభించాయని నకిలీ పత్రాలు చూపించి భయపెట్టారు. ఏ క్షణమైనా మిమ్మల్ని అరెస్టు చేస్తారని బెదిరించారు. ఈ కేసులోంచి బయటపడాలంటే మీ ఖాతాలో ఉన్న నగదు మొత్తాన్ని ఆర్‌బీఐ ఆధీనంలో ఉన్న ఖాతాకు బదిలీ చేయండి, మీ అకౌంట్ లావాదేవీలు అన్నీ సక్రమంగానే ఉన్నాయని తేల్చిన తర్వాత మీ డబ్బులు యథావిధిగా మీ ఖాతాలో జమచేస్తారని నమ్మించారు. దాంతో బాధిత మహిళ తన ఖాతాలోని డబ్బులు వారు చెప్పిన అకౌంట్‌కు బదిలీ చేసింది. ఆ వెంటనే నిందితులు కాల్ కట్ చేశారు. తర్వాత షాక్ నుంచి కోలుకున్న మహిళ జరిగిన విషయం కుటుంబ సభ్యులకు చెప్పింది. ఇదంతా ఏదో మోసంలా ఉందని గుర్తించి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అత్యధిక మెజారిటీ ఇచ్చిన ఓటర్లకు ధన్యవాధాలు : నితీష్ భోలే

రాంగోపాల్‌పేట్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనే 3వ అత్యధిక మెజారిటీ ఇచ్చిన రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని 47వ బూత్ ఓటర్లకు మహంకాళి సికింద్రాబాద్ జిల్లా లిగ్విస్టిక్ మైనారిటీ మోర్చా ప్రధాన కార్యదర్శి నితీష్ భోలే కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం బీజేపీ శ్రేణులతో కలిసి బూత్ పరిధిలోని రాంగోపాల్‌పేట్, నల్లగుట్ట జే లైన్ పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ బీజేపీ ఓటర్లను కలిసి వారి కీలకమైన మద్దతుకు ధన్యవాదాలు తెలుపుతూ వారిని సత్కరించారు.

కార్యక్రమంలో డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు హేతా షా, నాయకులు అశ్విన్ నీలా, హేమంత్ సర్దా, నీరజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కాలేజీకి మరమ్మతులు చేయండి

- చుట్టూరా ఫెన్సింగ్‌తో పాటు కొత్తగా లాన్ కూడా
- మెయిన్ లైబ్రరీ సమీపంలో 500 మందికి సరిపడేలా నూతన రీడింగ్ భవనం
- చర్యలు చేపట్టాలని హెచ్‌ఎండీఏకు ఇన్‌చార్జి వీసీ దానకిషోర్ ఆదేశాలు

హైదరాబాద్ సిటీ, జూన్12 (ఆంధ్రజ్యోతి) : ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీని మరమ్మతులు చేసి పెయింటింగ్ వేయడానికి ఇన్‌చార్జీ వీసీగా ఉన్న మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ ఆదేశాలిచ్చారు. ఆర్ట్స్ కళాశాల చుట్టూ ఫెన్సింగ్ వేయడంతో పాటు ఎస్‌బీఐ ముందు భాగంలో నూతనంగా లాన్ అభివృద్ధి చేయాలని, మెయిన్ లైబ్రరీ సమీపంలోనే 500 మంది విద్యార్థులకు సరిపడా ఒక రీడింగ్ భవనాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని వీసీ అధికారులను కోరారు. వీటన్నింటికీ అవసరమైన నిధులను హెచ్‌ఎండీఏ నుంచే విడుదల చేస్తామని దానకిషోర్ తెలిపారు. బుధవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీని ఇన్‌చార్జీ వీసీగా ఉన్న మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ సందర్శించారు. కాలేజీలోని లైబ్రరీతో పాటు తరగతి గదులను, సెమినార్ హాల్స్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మొదటి అంతస్తులోని పలు గదులను పరిశీలించారు. అలాగే తరగతి గదుల్లో ఉన్న విద్యార్థులు, అధ్యాపకులతో దానకిశోర్ మాట్లాడారు. పలు వివరాలు తెలుసుకున్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ, ఓఎస్డీ రెడ్యానాయక్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కుతాడి అర్జున్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భీనవేని రామ్‌షెపర్డ్, హెచ్‌ఎండీఏ ఇన్‌చార్జీ చీఫ్ ఇంజనీర్ పరంజ్యోతి, ఓయూ చీఫ్ ఇంజనీర్ ప్రొఫెసర్ రాధిక తదితరులున్నారు.

ఆర్పీఎఫ్ పోలీసుల అదుపులో ఉత్తరప్రదేశ్ బాలకార్మికులు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): కూలీ పని కోసం లింగంపల్లి రైల్వే స్టేషన్‌కు చేరుకున్న ఇద్దరు బాలకార్మికులను ఆర్పీఎఫ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లింగంపల్లి ఆర్పీఎఫ్ సీఐ మనోజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ విశ్వజిత్ బచ్‌పన్ బచావో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నరేష్‌లతో పాటు జీఆర్‌పి పోలీసులు కలిసి తనిఖీలు చేస్తుండగా ఒంటరిగా కనిపించిన ఇద్దరుబాలకార్మికులను అదుపులోకి తీసుకుని విచారించారు. ఉత్తరప్రదేశ్ నుంచి హైద్రాబాద్‌లో రెండేళ్ల క్రితమే ఓమధ్యవర్తి వ్యక్తితో హైద్రాబాద్‌లో భవన నిర్మాణ రంగంలో కూలి పనిచేస్తున్నామని అక్కడ ఉండలేక తిరిగి ఉత్తర ప్రదేశ్‌కు వెళ్లిపోదామని తాము లింగంపల్లి రైల్వే స్టేషన్‌కు వచ్చామని విచారణలో వెల్లడైంది. వెంటనే బాల కార్మికులు నుంచి తీసుకున్న వివరాలను సేకరించిన పోలీసులు జీఆర్‌పి పోలీసులకు మధ్యవర్తి ఎవరో తెలుసుకునేందుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బఛ్‌పన్ బచావో ప్రతినిధులు సైదాబాద్‌లోని పునరావాస కేంద్రంలో చేర్పించారు. బాలకార్మికులను ఐడీ కార్డు తీసుకుని అప్పగిస్తామని సీఐతెలిపారు.



రైల్వే స్టేషన్‌లో పట్టుబడ్డ గంజాయి, నిందితులు

రైల్వేస్టేషన్‌లో గంజాయి పట్టివేత

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర గంజాయి సరుకు సరఫార చేసేందుకు రైల్వేస్టేషన్‌లో నిలబడి ఉన్న ఇద్దరిని వద్ద నుంచి 24 కిలోల గంజాయి సరుకును సికింద్రాబాద్ రైల్వే పోలీసులు, సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ జావెద్, ఎస్సై రమేష్, మాజీద్‌లు తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం నెంబరు 7లో మహారాష్ట్ర పూణేకు చెందిన షేక్ రిజ్వాన్ (27), రాహుల్ పింబ్లే ఇద్దరు అనుమానస్పదస్థితిలో కనిపించడంతో ఇద్దరిని పట్టుకబోయిన ఆర్పీఎఫ్, జీఆర్‌పి కానిస్టేబుళ్లకు షేక్ రిజ్వాన్ పట్టుబడ్డాడు. తీరా జీఆర్‌పి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించగా ఓడిస్సాకు చెందిన నీలు బస్త్రారా (29) కిరణ్ బాగ్ సింగ్ (26) సచిన్ పాల్వా (24), లక్ష్మణ్ ఖాలే పేర్లు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో సచిన్ పాల్వా, షేక్ రిజ్వాన్ నీలు బాస్త్రారా, కిరణ్ భాగ్ సింగ్‌లు అరెస్టు చేయగా లక్ష్మణ్ ఖాలే, రాహుల్ పింబ్లాలు ప్రస్తుతం పరారీలోఉన్నారని డిఎస్‌పి తెలిపారు. నిందితుల నుంచి రూ.6లక్షల విలువ చేసే 24 కిలోల గంజాయి సరుకును జీఆర్‌పి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



ఆర్ట్స్ కాలేజీని పరిశీలిస్తున్న ఇన్‌చార్జీ వీసీగా ఉన్న మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్

థాయిలాండ్ వర్సిటీలకు ఆరుగురు పీహెచ్‌డీ విద్యార్థుల ఎంపిక

స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లో భాగంగా థాయిలాండ్ వర్సిటీకి ఓయూ పరిశోధక విద్యార్థులు వెళ్లడానికి హెచ్‌ఎండీఏ నుంచి ఫెలోషిప్ సహకారాన్ని అందిస్తున్నట్లు ఓయూ ఇన్‌చార్జ్ వీసీ దానకిషోర్ తెలిపారు. ఓయూకు సంబంధించిన వివిధ ఫ్యాకల్టీల నుంచి పీహెచ్‌డీ విద్యార్థులను ఎంపిక చేయాలని కోరారు.

పేదప్రజల సంక్షేమానికి కృషి

● ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్

బౌద్ధనగర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజవర్గ పేదప్రజల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని మాజీ డిప్యూటీ స్పీకర్, స్థానిక శాసనసభ్యులు తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. బుధవారం సీతాఫల్‌మండి ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ, యువనాయకుడు తీగుళ్ల రామేశ్వర్‌గౌడ్‌తో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాల్లో సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, ఎంతోమంది లబ్ధిదారులకు అనేక సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. ఈ పథకాల వలన పేదప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకు రామచందర్, గరికిపాటి చంద్రశేఖర్, రాజు సుందర్, బెజ్జంకి రాజేష్, ప్రకాశ్, అశ్విన్, సాయి పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



హరిహరకళాభవన్ ఆవరణలో . ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

హరిహరకళాభవన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ హరిహర కళాభవన్ ఆవరణలో గురువారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తమ సమస్యలు పరిష్కరించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్. వెంకటికి వినతిపత్రం సమర్పించారు. ఆశాలకి నష్టం కలిగించే పరీక్షలు వద్దు, పారితోషికం 18వేలకి పెంచాలి, ప్రతి నెల 2వ తేదీ జీతాలు చెల్లించాలి, పనిభారం తగ్గించాలి, పల్స్ పోలియో, వివిధ పరీక్షలకి నిర్వహించిన బకాయిలు పీఆర్‌సీ ఎరియర్స్ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ, కార్యదర్శి ఎ.వెంకటేష్, సౌత్ కమిటీ అధ్యక్షుడు ఎం.మీన, యాదమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లి రైల్వే స్టేషన్‌లో చిన్నపిల్లలను పనికి పంపవద్దంటూ అవగాహన కల్పిస్తున్న ఆర్పీఎఫ్ సీఐ కల్పన


పిల్లల్ని బడికి పంపాలి - పనికి పంపొద్దు

● బాల కార్మికుల నిర్మూలనా వ్యతిరేక దినోత్సవం

● రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అవగాహన

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): తమ పిల్లల్ని బడికి పంపాలే గానీ పనికి పంపవద్దని నాంపల్లి ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కల్పన సూచించారు. బాల కార్మికుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా నాంపల్లి రైల్వే స్టేషన్‌లో ప్లకార్డులను పట్టుకున్న ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్ల బృందం ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ సెక్యూరిటీ కమీసనర్ డెబస్మితి బెనర్జీ ఆదేశాల మేరకు బాల కార్మికుల నిర్మూల దినోత్సవంలో భాగంగా ప్లకార్డులతో ర్యాలీ అవగాహన ప్రయాణికులకు కల్పిస్తున్నామన్నారు. రైలు దిగిన ప్రయాణికులను కాసేపు మాట్లాడి తమ పిల్లల్ని బడికి మాత్రమే పంపాలని పనిలోకి పంపవద్దని, చిన్న వయస్సులో బాలికలకు పెండ్లీలు చేయవద్దని సూచించారు. తమ పిల్లల్ని బాగా చూసుకునే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. రైల్వే స్టేషన్‌లో గానీ రైళ్లలో ఒంటరిగా ఉన్న చిన్నారులను పట్టుకునేందుకు ఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుళ్లతో ప్రత్యేక టీం బృందం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్పీఎఫ్ ఎస్సై రంగారావు, మహిళా కానిస్టేబుళ్లు అనుష, నేహాలు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన తేజ్‌పాల్



సీఎం రేవంత్‌రెడ్డితో తేజ్‌పాల్. చిత్రంలో ఎమ్మెల్యే శ్రీగణేష్

తిరుమలగిరి జూన్ 12 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తేజ్‌పాల్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా శ్రీగణేష్ విజయానికి సీఎం కృషి చేసినందుకు గాను కృతజతలు తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.